# మోడల్ పేపర్ - III

# ప్రథమ భాష తెలుగు పేపర్-1

సమయం: గం.2:45 ని — మార్కులు: 40

**పార్ట్ - A & B**

**పార్ట్ - A**

I అవగాహన - ప్రతిస్పందన — 12 మా

1 అ) ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థం రాయండి — 1×4=4 మా

అ. తన చూపంబుధి మీద జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీ సీమంబులన్ బూన్చితో
కన భోవీధికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి చిట్టాదిగ్ర
క్కన నొక్కండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

(లేదా)

ఆ శివరాజంతట మేల్ముసుంగు దెరలో - స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవసౌదామిని బోలు నా యవనకాంతా రత్నమున్ భక్తిగౌ
రవముల్ వాఱగ జూచి పల్కె ''వనితారత్నంబు లీభవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు మాతా! తప్పు సైరింపుమీ!''

2. ఆ) కింది పద్యాలలో ఒక దానిని పూరించి భావాన్ని రాయండి — 1×4=4 మా

అ. దెసలను కొమ్మ లొయ్య .......... .......... ..............
........... .................. ................ ..................
........... .................. ................ ..................
........... .................. ................ .................. సముత్సుకా కృతిన్

(లేదా)

ఆ. ఉరుగుణవంతు .. డొడ్ల .......... .......... ..............
........... .................. ................ ..................
........... .................. ................ ..................
........... .................. ................ .................. తాలిమినీయదె వెన్న భాస్కరా!

ఇ) కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలు తయారు చేయండి. — 4 × 1 = 4 మా

చెకుముకి రాయితో దూదిని వెలిగించి నిప్పును తయారు చేస్తారు. నిప్పు గురించి తెలియని ఆది మానవుడు మొదట పచ్చి పదార్థాలు తిన్నాడు. నిప్పు కనిపెట్టాక పదార్థాలను ఉడకబెట్టి రుచికరంగా తిన్నాడు. కాబట్టి నిప్పును కనుగొనడం, చక్రమును కనుగొనడం అనేవి ఆధునిక నాగరికతకు, మానవప్రగతికి సంకేతాలు.

ప్రశ్నలు

**II** స్వీయరచన 18 మా

ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. $4 \times 2 = 8$ మా

7. డా.గడియారం వెంకట శేషశాస్త్రి గురించి వ్రాయండి.

8. వ్యాసం ప్రక్రియను వివరించండి.

9. 'ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మననేస్తాలు' ఈ వాక్యంతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?

10. చిత్రగ్రీవానికి తల్లిపక్షి, తండ్రి పక్షి నుండి ఏమేమి సంక్రమించాయి?

ఉ. కింది ప్రశ్నలకు 10, 12 వాక్యాలలో జవాబులు రాయండి. $2 \times 5 = 10$ మా

11. 'భిక్ష' పాఠ్య భాగ సారాంశాన్ని రాయండి.

(లేదా)

మానవుడు సాధించిన ప్రగతిని విద్వాన్ విశ్వం వర్ణించిన తీరుపై మీ అభిప్రాయం రాయండి.

12. గోరంత దీపాలు కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్పతనాన్ని మీ సొంత మాటల్లో వ్రాయండి

(లేదా)

అమరావతి సాంస్కృతిక వైభవాన్ని మీ సొంతమాటల్లో చెప్పండి.

## పార్ట్ - B

సమయం: 30 ని మార్కులు: 10

**III** భాషాంశాలు (పద జాలం - వ్యాకరణాంశాలు)

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు గుర్తించి వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో సమాధానపు అంకెను వేయండి. 20 × 1/2 = 10 మా

1. పుణ్య స్త్రీలు భారతదేశానికి అదృష్ట కల్పలత్తలు - గీతగీసిన పదానికి అర్థం ( )
   1. ఆకు 2. తీగ 3. కొమ్మ 4. వృక్షం

2. ఒకటవ శతాబ్దినాటికే అమరావతి మహానగరం - గీత గీసిన పదానికి అర్థం ( )
   1. 50 సం॥ 2. 100 సం॥ 3. 10 సం॥ 4. 1000 సం॥

3. అమృత మయములైన కిరణాలు కలవాడు - వ్యుత్పత్త్యర్థము ( )
   1. ఇంద్రుడు 2. సూర్యుడు 3. రజనీకరుడు 4. సుధాకరుడు

4. పతిని సేవించుటయే వ్రతముగా కలది - వ్యుత్పత్త్యర్థము ( )
   1. సతి 2. ఇంతి 3. పతివ్రత 4. భార్య

5. అక్షతలు అనే పదానికి వికృతి పదం ( )
   1. తిట్లు 2. అక్షింతలు 3. అచ్చితలు 4. అచ్చుతలు

6. నీరు అనే పదానికి ప్రకృతి పదం ( )
   1. ఉదకము 2. జలము 3. నీరము 4. సవిలము

7. విష్ణువుకు సేవ చేస్తే యముడు శాంతిస్తాడు. గీతగీసిన పదాలకు నానార్థం ( )
   1. హరుడు 2. సూర్యుడు 3. నలువ 4. హరి

8. శ్రీ కాళహస్తీశ్వరా! నీవే దిక్కు - గీత గీసిన పదానికి నానార్థం ( )
   1. సిరి, సంపద 2. లక్ష్మి, ఏనుగు 3. సిరి, సాలెపురుగు 4. పాము, ఏనుగు

9. మాతా తప్ప సైరింపు మీ - గీత గీసిన పదానికి పర్యాయపదం ( )
   1. జనని, జనకులు 2. తల్లి, అమ్మ 3. తల్లిదండ్రులు 4. అమ్మానాన్నలు

10. చిక్కని పాలు కావాలి – గీత గీసిన పదానికి పర్యాయపదం ( )

1. ఉదకం, క్షీరం 2. దుగ్ధం, తేనె 3. సుధ, నీరు 4. దుగ్ధం, క్షీరం

11. 'ముత్తైదవ' పదమును విడదీయుము ( )

1. ముత్త+ఐదవ 2. ముత్తి+ఐదవ 3. ముత్తై+దవ 4. ముత్త+ఏదవ

12. 'వాఙ్మయ' అభివృద్ధి చెందడం భాషలక్షణం – సంధి పేరు ( )

1. గసడదవాదేశ సంధి 2. ప్రాతాదిసంధి 3. అనునాసిక సంధి 4. గుణ సంధి

13. రాత్రి అనెడి స్త్రీ సమాసపదం గుర్తించండి. ( )

1. నిశాసతి 2. రాత్రిస్త్రీ 3. నిశాశ్రీ 4. నిశాపతి

14. తల్లిదండ్రులు ఇది ఏ సమాసానికి ఉదాహరణ ( )

1.దంద్వ సమాసం 2. ద్విగు సమాసం 3. షష్ఠి తత్పురుష 4. నై తత్పురుష

15. 'సురుచిర తారకాకుసుమశోభి' అలంకారాన్ని గుర్తించండి ( )

1. రూపకం 2. ఉత్ప్రేక్ష 3. ఉపమ 4. స్వభావోక్తి

16. కింది వానిలో ఉపమావాచకాన్ని తెలిపే పదం ఏది? ( )

1. కాఉకు 2. వలె 3. అందు 4. లోపల

17. నజభజ జజర గణాలు ఏ పద్యానికి చెందినవి ( )

1. శార్ధూలం 2. చంపకమాల 3. ఉత్పలమాల 4. సీసం

18. వడిగాని టేకులుప్పతిల వారిన కేసరముల్ దలిర్పంబు – ఈ పాదం ఏ వృత్త్వానికి చెందినది ( )

1.చంపకమాల 2. కందము 3.ద్విపద 4. ఉత్పలమాల

19. మత్తేభంలో యతి స్థానం ఎంత? ( )

1. 10 2. 11 3. 14 4. 13

20. ఒకే పదాన్ని అర్థం భేదంతో ప్రయోగిస్తే అది ఏ అలంకారం ( )

1. వృత్త్యను ప్రాస 2. ఛేకాను ప్రాస 3. ఉపమ 4. యమకం